# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 19-06-2026** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **ఆంధ్రప్రదేశ్ లో ఆక్వా రైతులు, పొగాకు రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.**

2. **తెలంగాణలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం నిర్వహించే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఈరోజు పాల్గొంటారు**

3. **అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.**

4. **ఆంధ్రప్రదేశ్‌లో గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.**

==========================

ఆంధ్రప్రదేశ్ లో ఆక్వా రైతులు, పొగాకు రైతుల ప్రయోజనాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆక్వా రంగంపై నిన్న నిర్వహించిన సమీక్ష సమావేశంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఆక్వా మేత ధరల స్థిరీకరణ కోసం రైతులు, తయారీదారులతో కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కమిటీ నివేదిక అనంతరం ధరలపై తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం పొగాకు రైతులు, ట్రేడర్లతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అన్ని పొగాకు సంస్థలుకొనుగోళ్లు చేపట్టాలని, అనధికారిక కొనుగోళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశం అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు పాత్రికేయులతో మాట్లాడుతూ,

వాయిస్ ..30.. సెకన్లు

--------------------------

తెలంగాణలో విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్యా వాతావరణం కల్పన, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం నిర్వహించే రాష్ట్ర స్థాయి ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఈరోజు పాల్గొంటారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగే ఈ కార్యక్రమంలో “మాదకద్రవ్య రహిత పాఠశాలలు -- కళాశాలలు” పేరుతో సామూహిక ప్రతిజ్ఞ చేయించనున్నారు. విద్యార్థుల్లో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించడం, నివారణ చర్యలను బలోపేతం చేయడం వంటి అంశాలపై అవగాహన కలిపించనున్నారు.

అనంతరం విద్యార్థులకు "విద్యార్థి కిట్లు" ముఖ్యమంత్రి పంపిణీ చేయనున్నారు. దాదాపు 15 వేల మంది విద్యార్థులు పాల్గొననున్న ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

---------------------------

అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఆయన నిన్న పాత్రికేయులతో మాట్లాడుతూ పక్కా గృహాల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తూ ఇప్పటి వరకు నాలుగు లక్షల యాభై వేల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేశామని చెప్పారు. పేదల గృహ నిర్మాణం కోసం బడ్జెట్‌లో కేటాయించిన నిధులతో పాటు అదనంగా రెండు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని మంత్రి తెలుపుతూ,

వాయిస్..25.. సెకన్లు

---------------------------

యోగాంధ్ర-2026 కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ నెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు కోటి మందికి పైగా నమోదు చేసుకున్నారని నిన్న ఒక ప్రకటనలో వెల్లడించారు. యోగాంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లో పదవ తరగతి అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు ఈ రోజు విడుదల కానున్నాయి. ఈ రోజు ఉదయం 10 గంటలకు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఫలితాలను విడుదల చేయనున్నారని పరీక్షల విభాగం సంచాలకులు ఒక ప్రకటనలో వెల్లడించారు. మే 25 వ తేది నుంచి ఈ నెల 4వ తేది వరకు ఈ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ bse.ap.gov.in ద్వారా తెలుసుకోవచ్చని అలాగే, మన మిత్ర వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా కూడా ఫలితాలు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ లో గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా పరవాడలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలను నిన్న దహనం చేశారు. అనంతరం హోం మంత్రి అనిత మాట్లాడుతూ యువతను మాదక ద్రవ్యాల బారి నుంచి రక్షించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ఈగల్' వ్యవస్థ ద్వారా గంజాయి సాగు, రవాణాను సమర్థవంతంగా అరికడుతున్నామని మంత్రి తెలియజేస్తూ,

వాయిస్ ..30..సెకన్లు

---------------------------

మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి

మహమ్మద్ అజారుద్దీన్‌తో కలిసి నిన్న సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవాల సందర్భంగా హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని జిల్లా కేంద్రాల్లో ఉర్దూ కవి సమ్మేళనాలు, ముషాయిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా మైనార్టీ యువతకు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందించనున్నామని, పథకం అమలుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ లో ఉపాధ్యాయుల ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన డీఎస్సీ నియామక ప్రక్రియకు సంబంధించిన అంశాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొత్స సత్యనారాయణ తో పాటు పలువురు పార్టీ నేతలు నిన్న గవర్నర్‌ను కలిశారు. విజయవాడలోని లోక్ భవన్ లో గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ను కలిసి డీఎస్సీ ప్రక్రియలో అభ్యర్థులు వ్యక్తం చేస్తున్న సందేహాలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డీఎస్సీ ప్రక్రియపై పలు అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అలాగే డీఎస్సీ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి, నియామక ప్రక్రియలో ఉన్నట్లు భావిస్తున్న లోపాలపై తగిన చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరామని తెలిపారు.

---------------------------

అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఆయన నిన్న పాత్రికేయులతో మాట్లాడుతూ పక్కా గృహాల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తూ ఇప్పటి వరకు నాలుగు లక్షల యాభై వేల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేశామని చెప్పారు. పేదల గృహ నిర్మాణం కోసం బడ్జెట్‌లో కేటాయించిన నిధులతో పాటు అదనంగా రెండు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని మంత్రి తెలుపుతూ,

వాయిస్..25.. సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్ లోని గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రధానమంత్రి సూర్యఘర్, పీఎం కుసుమ్, విద్యుత్ పంపిణీ వ్యవస్థ పునరుద్ధరణ–ఆర్డీఎస్ఎస్ పథకాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అధికారులను ఆదేశించారు. చిత్తూరులో నిర్వహించిన విద్యుత్ సంస్కరణల అమలు కమిటీ సమావేశంలో ఆయన నిన్న మాట్లాడుతూ, సెప్టెంబర్ 30 నాటికి అపరిష్కృతంగా ఉన్న విద్యుత్, సోలార్ పనులను పూర్తి చేయాలని సూచించారు. సూర్యఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సౌర ఫలకాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

---------------------------

తూర్పు విదర్భ నుండి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా తమిళనాడు వరకు అల్పపీడన ద్రోణి సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లో రానున్న మూడు రోజులపాటు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

అలాగే తెలంగాణలోనూ పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని  తెలిపింది.

-------------------------

ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. మచిలీపట్నంలో నిర్వహించిన జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన నిన్న మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద లక్షా ముప్పై మూడు వేల రైతు కుటుంబాలకు రెండువందల యాభై రెండు కోట్ల తొంభై నాలుగు లక్షల రూపాయల పెట్టుబడి సాయం అందించామని తెలిపారు. మచిలీపట్నం పోర్టు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకంగా మారనుందని, పోర్టు, ఫిషింగ్ హార్బర్ ప్రాజెక్టులు పూర్తయితే వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు.

======================